నేడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేలా

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం 9.30గంటలకు ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, పి.బి.సాయిశ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి నుండి పిజీ వరకు విద్యార్హత కలిగి, 18సంవత్సరాల నుండి 30సంవత్సరాల వయస్సు మధ్యలో వున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉద్యోగ మేళాకు 12స్థానిక, బహుళజాతి కంపెనీలు పాల్గొని అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. అర్హత కల్గిన నిరుద్యోగ యువత వారి విద్యార్హత పత్రాలు నకలు, ఆధార్ కార్డ్ నకలు, 3బయోడేటా పత్రాలు, 2పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్లు-8317652552, 9550967353 నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

గ్రంధాలయానికీ పోటీ పరీక్షల పుస్తాకాల వితరణ

విశాలాంధ్ర-కొత్తూరు... కొత్తూరు శాఖా గ్రందాలాయనికి మండలపరిషత్ ప్రత్యేక అహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్ వివిధ పోటీ పరీక్షలకు సంబందించి పుస్తకాలను వితరణగా అందజేశారు. ప్రస్తుతం ఏపీపిఎస్ గ్రూప్ 2 ఇతర ఉద్యోగాల ఎంపిక పరీక్షలు కు ఉపయోగపడే ప్రముఖ ప్రచురణ సంస్థ ఎస్&ఎస్ ముద్రించిన పుస్తకాలను గ్రంధాలయం కు ఇచ్చినట్లు.ప్రశాంత్ తెలిపారు. కాగా 2019లో భారీఎత్తున జరిగిన సచివాలయల ఉద్యోగాల ఎంపిక పరీక్షలు సందర్భాల్లో కూడా ప్రశాంత్ పెద్దయెత్తున పోటీ పరీక్షల పుస్తకాలను నేరుగా నిరుద్యోగులకు ఉచితంగా అందజేశారు. ఇవి చదివిన వారిలో చాలా మందికి. సచివాలయా ఉద్యోగాలకు ఎంపికయినారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ఎంపీ మోడల్ ఆదర్శ పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు ఇప్పటివరకు జరిగిన పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సంతబొమ్మాళి ఎంపీ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

సంతబొమ్మాలిలో లూయిా బ్రెయిలీ జన్మదినోత్సం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి భవిత కేంద్రంలో లూయిా బ్రెయిలీ జన్మ దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈఓలు జే చిన్నవాడు, డి అర్జునుడులు జ్యోతి ప్రజ్వలన చేసి, లూయిా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామకృష్ణ, భవిత ఉపాధ్యాయులు, బి.భాస్కరరావు, బి.అచ్యుతరావు, ఫిజియోథెరపిస్టు జి కిరణ్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శివాజీ పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట : మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత గౌతు శ్యామసుందర శివాజీ ఈ మండలం ఎర్రముక్కాం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ నాయకుడు కోడ శ్రీరాములు కుటుంబాన్ని గురువారం సాయంత్రం పరామర్శించారు. మృతుని కుమారుడు తేజ, భార్య నూకమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, వాసుపల్లి కృష్ణారావు, బైపల్లి పేరయ్య, బైపల్లి అప్పలస్వామి, కోనేటి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలి

సీపీఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయకపోతే చెత్తను ఊడ్చినట్లు ఊడ్చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామూర్తి, సిపిఐ నాయకులు టి.తిరుపతిరావులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద 2వ రోజు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన డిమాండ్లు పరిష్కరించకపోవడం విడ్డురంగా ఉందని అన్నారు. సంక్రాంతి, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈవిధంగా ప్రభుత్వ తీరు ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్ సరెండర్ లీవులు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్ ఇంక్రిమెంట్లు త్వరగా పూర్తి చేయాలని, డి.ఏ.ఏరియర్స్ బకాయిలు చెల్లించాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కరోనా మరియు ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఆర్థిక సహకారం రూ.50 లక్షలు అందించాలని, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, క్లాప్ డ్రైవర్లకు 18,500 రూబీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాఘవ, కె.అప్పలరాజు, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు డోల.శంకరరావు, నాయకులు జె.గురుమూర్తి, కె.వేణుగోపాల్, ఎన్. పార్థసారథి, ఆర్.గణేష్,డి. రమణ, ఏ.శంకర్, ఎన్. తిరుమల, ఏ.మణి, తారక, రామచంద్ర, సీతమ్మ, మంగమ్మ, లక్ష్మీ, బుగిలమ్మ, సోగ్గాడు, తదితరులు పాల్గొన్నారు. ప్రజాగాయకులు వి.శ్రీనివాసరావు అభ్యుదయ గీతాలు ఆలపించారు.

ఆర్థికంగా బలోపేతమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-మందస : మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ పతి దీదీ ప్రధాన లక్ష్యమని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో లక్‌పతి దీదీపై వివోఏలకు, సీసీలకు ట్రైనింగ్ (శిక్షణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు మాట్లాడుతూ అక్కా చెల్లమ్మలకు లక్షధికారిగా చెయ్యడమే లక్ పతి దీదీ అర్థం అని, సంఘ సభ్యులకు జీవనోపాధి మెరుగుపరచటం, ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ పతి దీదీ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రతీ గ్రామ సంఘం పరిధిలో ఆర్థికంగా వెనుకబడిన వారిని, మానవాభివృద్ధి సూచికలో వెనుక బడిన వారు, సామజికంగా వెనుకబడిన వారు ఎవరైతే స్వయం సహాయక సంఘాలలో ఉన్నారో (నిరుపేదలు, పేదలు)అటువంటి వారిని అనగా నెలకు పది వేలు లోపు ఆదాయం తక్కువగా ఉన్న సంఘ సభ్యులను గ్రామ సంఘాల పరిధిలో విఓఏలు గుర్తించి తీర్మానాలు చెయ్యాలని తెలిపారు. అనంతరం ఒక కుటుంబానికి సంవత్సరానికి ఖర్చులు అన్ని పోను లక్ష రూపాయలు ఆదాయం ఆ కుటుంబానికి మిగలాలని, నెలకు కనీసం 10,000రూపాయలు కంటే ఎక్కువ ఆదాయం కుటుంబానికి కల్పించడమే లక్ష పతి దీదీ అంతిమ లక్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీలు కిషోర్, తేజ, గణపతి, కూర్మారావు, అకౌంటెంట్ కళ్యాణి, సివో రాజారావు,వీవోఏలు పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభించిన సర్పంచ్, బురల్లి

విశాలాంధ్ర-నరసన్నపేట : మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు గురువారం పట్టణంలో రహదారి పనులు శంఖుస్థాపన చేశారు. స్థానిక జి.టి.రహదారి నుండి ఎం.ఎల్.ఆర్.డిగ్రీ కళాశాల ముందు నుండి జాతీయ రహదారి వరకూ సుమారు రూ.20లక్షలతో సిమ్మెంటు రహదారి పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ రూ.10లక్షలు మంజూరు చేయగా, ఉపాధి హామీ పథకం నిధులు రూ.5లక్షలు, మేజర్ పంచాయితీ నిధులు రూ.5లక్షలుతో రహదారి నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, డా.ముద్దాడ బాలభూపాలనాయుడు, పాగోటి రాజారావు, ముద్దాడ అప్పలనాయుడు, పంచాయితీ ఈవో, సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి సర్పంచ్‌కు దక్కిన అరుదైన గౌరవం

విశాలాంధ్ర-మందస : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అభివృద్ధి పదంలో ముందుకు దూసుకుపోతున్నారనే దానికి నిదర్శం మండలం కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్యమురళీ. ఆమె సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహకారంతో ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కారించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల ఎపి హెచ్‌ఆర్‌డిఐ ఆధ్వర్యంలో విశాఖ పట్నంలో మూడురోజులు పాటు నిర్వహించిన షి ఈజ్ ఎ చాలెంజ్ మేకర్ కార్యక్రమంలో పలాస డివిజన్ స్థాయిలో దివ్య మురళీ ఏకైక సర్పంచ్‌గా ఎంపికయ్యారు. ఒక వైపు కుటుంబాన్ని సమర్ధవంతంగా నడిపిస్తూ మరో వైపు ప్రజాసంక్షేమానికి అంతే ప్రాధాన్యత ఇస్తూ పంచాయతీ అభివృద్ధిని ముందుకు నడిపిస్తున్నారు. ఈ నెల 5న ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగబోయే జాతీయ మహిళా కమిషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొంటున్నారు. ఇటువంటి మరెన్ని కార్యక్రమాల్లో పాల్గొని తనవంతు ప్రజాసేవ చేస్తామని ఆమె తెలిపారు. తన భర్త సేనాపతి మురళీ కుటుంబ సభ్యులకు ఎళ్లప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి స్కూల్ ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా హై స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పండి బిందు మాధవి తెలియజేశారు.ఈనెల 7వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ కళ్యాణి స్కూల్ ఆవరణములో వివేకానందుని జీవితం, విద్యార్థులకు మార్గదర్శకం అనే అంశంపై వ్యాసరచన ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.6,7,8 తరగతులకు జూనియర్స్ గాను 9,10 ఇంటర్ విద్యార్థులు సీనియర్స్‌గాను పరిగణించబడతారని తెలిపారు.పాఠశాల నుండి విభాగానికి ముగ్గురు విద్యార్థులకు అర్హత ఉంటుందని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడునని తెలిపారు.పూర్తి వివరాలకు పాఠశాల ఫోన్ 8498841717 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

నూతన పెన్షన్ పెంపుతో వృద్ధులకు, వికలాంగులకు మేలు

- జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ గురాన తిరుమల మానస

విశాలాంధ్ర -రణస్థలం: మండలం, వల్లభరావుపేట గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పెన్షన్ రూ.3వేలు పెంపు కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ గురాన తిరుమల మానస పాల్గొని పెన్షన్ పెంపు వలన వృద్ధులకు వికలాంగులకు ఎంతో లబ్ది పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్, మహంతి సత్యనారాయణ, గడి సత్యం, గురాన చిరంజీవి, గడి రమణ, సచివాలయం సలహా సిబ్బంది వలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అంతరవర్సిటీ క్రికెట్ పోటీలకు బిఆర్‌ఏయు జట్టు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఈనెల 7 నుంచి 15వ తేదీ వరకు చెన్నైలో జరగనున్న సౌత్ జోన్ అంతరవర్సిటీ క్రికెట్ పోటీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున పాల్గొనే జట్టును ఎంపిక చేశారు. శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల చిలకపాలెం మైదానంలో రెండు రోజులపాటు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు అనుబంధ కళాశాలల నుంచి 89 మంది క్రీడాకారులు హాజరు కాగా ఇందులో 11 మందిని ఎంపిక చేశారు. అలాగే ఐదుగురిని ఎక్స్ట్రా ప్లేయర్స్‌గా ఎంపిక చేశారు. ఈ క్రీడాకారులకు వర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డికి అడ్డయ్య స్పోర్ట్స్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ బి.వి. రమణమూర్తి ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు అధ్యాపకుడు డాక్టర్ అభినందించారు.

గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా పాలనలో జవాబుదారీతనం

- అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపు
- ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర -నరసన్నపేట/సరుబుజ్జిలి: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం సరుబుజ్జిలి మండలం రావి వలస మరియు చిన్న వెంకటాపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గడపలకు వెళ్లి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గడిచిన నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో అందించిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని, నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు. సాంకేతిక పరమైన కారణాల వలన ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే...! గ్రామ సచివాలయం ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కెవిజి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవరు మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర రావు, వైస్ ఎంపీపీ శివానంద బాబు, స్థానిక సర్పంచ్ లు

వందాన కృష్ణారావు, గజ్జన మోహన్ రావు స్థానిక నాయకులు, సురవరపు హరినారయన, గురుగుబెల్లి గణేష్, బొంగు సత్యనారాయణ, కొరపాపు గోవిందరావు, సిరిపల్లి శ్రీనివాసరావు తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

మంత్రి డా. సీదిరి సొంత నిధులతో పవర్ బోర్ ఏర్పాటు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చినబడాం గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు దృష్టికి తీసుకు వెళ్లగా మంత్రి డా. సీదిరి సొంత నిధులతో ఏర్పాటు చేసిన పవర్ బోర్ ను గురువారం పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉండదని, తాగునీరు సౌకర్యం కల్పించేందుకు మంత్రి సీదిరి అప్పలరాజుకు మున్సిపాలిటీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సనపల సింహాచలం, కౌన్సిలర్ ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మోహన్ కుటుంబాన్ని శివాజీ పరామర్శ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం డోకులపాడు గ్రామానికి చెందిన జర్నలిస్టు మోహన్ తల్లి పల్లేటి బాపనమ్మ (70) ఇటీవల మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ గురువారం గ్రామానికి వెళ్లి మోహన్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి కారణమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యాలయంను పున:ప్రారంభించాలి

జనసేన నాయకులు దిలీప్ పాణిగ్రాహి

విశాలాంధ్ర-మందస : మండలం కుమ్మరికుటియా గ్రామంలో ప్రాథమిక పాఠశాలను పున:ప్రారంభించాలని జనసేన నాయకులు దిలీప్ పాణిగ్రాహి కోరారు. గురువారం మందస ఎం.ఈ.వోకు వినతిపత్రం అందజేశారు. గిరిజన గ్రామాల్లో మూసి వేసిన పాఠశాలలను పున:ప్రారంభించి హస్టల్, పాఠశాలను గిరిజన పిల్లలకు విద్య అందించాలని వినతిపత్రంలో కోరారు. ఈపాఠశాలను ప్రారంభించడం వలన గ్రామంలోని బాలికలకు, చుట్టు ప్రక్కల గ్రామాలకు కూడా బంజరు యువరాజుపురం గ్రామానికి 5 కిలోమీటర్లకు పైగా నడక ద్వారా వెళ్లడం కంటే దగ్గర దూరం వెళ్లి చదువుకునే అవకాశం చేకూరుతుందని అన్నారు. ఆయనతో పాటు దినేష్, కిరణ్, బమ్మిడి మహేష్ ఉన్నారు.

సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు పరిశీలకునిగా డాక్టర్ భాస్కర్

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ క్రీడా విభాగానికి చెందిన డాక్టర్ ఏభాస్కర్ సౌత్ జోన్ అంతర్వర్సిటీ క్రికెట్ పోటీలకు పరిశీలకునిగా నియమితులయ్యారు ఈ నెల ఏడు నుంచి 15వ తేదీ వరకు చెన్నైలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈపోటీలకు పరిశీలకునిగా నియమితులైన భాస్కర్‌ను వర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అడ్డయ్య అభినందించారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : మండలం వడ్డినవలసలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి ధర్మాన కృష్ణ చైతన్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జండాను ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతీ విత్తనం కొనుగోలుపై రైతుకు బిల్లు అందజేయాలి : ఏవోబి సంధ్య

విశాలాంధ్ర-హిరమండలం : రైతులు కొన్న ప్రతి విత్తనం, ఎరువులు, పురుగు మందులు ఇతరత్రి ఏవస్తువు అయినా రైతు సంతకం తీసుకొని, కొనుగోలుపై బిల్లు అందజేయాలని వ్యాపారులను వ్యవసాయఅధికారులు ఏవో బి సంధ్య, ఏడిఏ కె.రవీంద్ర భారతిలు ఆదేశించారు,, గురువారం మండలంలోని పెర్టీ లైజర్స్ దుకాణల్లో వ్యవసాయఅధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈసందర్భంగా లైసెన్సులు, రికార్డులు ఖచ్చితంగా ఉండాలని రికార్డులు, లైసెన్స్‌లు లేకుండా విక్రాయాలు జరిపితే షాప్‌లను సీజ్ చేస్తా మన్నారు, రైతులు కు అమ్మిన ప్రతీ బ్యాగ్ రైతు వేలిముద్రతో ఈ పాస్ నమోదు చేయాలని పురుగు. మందులు,విత్తనాలు. ఎరువులు ఏ వస్తువు అయినా రైతు కు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మి బిల్లు తప్పనిసరిగా రైతుకు అందించాలని వ్యాపారులకు ఆదేశించారు. ప్రతి నెల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని విలేకరులకు తెలిపారు.

ప్రతి గృహానికి అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని ఎచ్చెర్ల గ్రామంలో గురువారం శ్రీ గిరిజ ముక్కంటేశ్వర స్వామి ఆలయము నుండి ఆలయ అర్చకులు సంతోష్ శర్మ జిల్లా విహెచ్పి అధ్యక్షులు ఆనందరావు కోశాధికారి ధర్మవరపు ఆచారి మండల ప్రముఖ కన్వీనర్ ఎస్ పి వి రమణ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ చంద్రుని ఆశీర్వాద అక్షతలు ప్రతి గృహానికి అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్షతులను ప్రతి ఇంట్లో కూడా తమ పూజ గదిలో భద్రపరుచుకొని శుభకార్యాల్లోనూ, పుట్టినరోజు జరుపుకునేటప్పుడు, ఆశీర్వదించడానికి, పుణ్య కార్యాలలోను, ప్రయాణాల్లో శుభసూచకంగా స్వామివారి ఆశీర్వాదక్షతలను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే మహా మంత్రంతో శ్రీవారి సేవకులు రాజేశ్వరి వారి ఆధ్వర్యంలో వసంత లక్ష్మి, పుష్పలత, సత్యవతి ఉమా తదితర మహిళామణులు, గుడ్ల శంకరరావు పొట్నూరు విష్ణు, భాస్కరరావు, మహిళా సేవకులు భక్తులు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బైరిపురం సచివాలయం వద్ద గురువారం రాష్ట్ర ప్రభుత్వము వృద్ధులకు, వికలాంగులకు పెంచిన పెన్షన్లను పంపిణీ చేయడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం 3 వేల రూపాయల పింఛన్లను పెంచుకుంటూ వచ్చారని కావున వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల రాబోయే ఎన్నికలలో దీవించాలని కోరారు.పెన్షన్లు పంపిణీలో కూడా వాలంటీర్లు ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్లు ఇస్తున్నారని అలాగే మంజూరు విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని కావున సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని మాట తప్పని మడమ తిప్పని నాయకుడుని ఆయనను దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

'నిజం గెలవాలి'లో బాధితులను భువనేశ్వరి పరామర్శ

విశాలాంధ్ర-ఆమదాలవలస : చంద్రబాబు నాయుడును అధికార పార్టీ అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేయడంతో దిగ్భ్రాంతి చెందిన అభిమానులు గుండెపోటుతో అక్టోబర్ నెలలో మృతిచెందారు. మృతుల కుటుంబాలను తెలుగుదేశం పార్టీ అన్నివిధాల ఆదుకుంటుందని అప్పట్లో నిజం గెలవాలి పేరిట నారా భువనేశ్వరి ఓదార్పు యాత్రకు శ్రీకారం చుట్టారు. వారికి నిజం గెలవాలి కార్యక్ర మంలో భాగంగా నారా భువనేశ్వరి ఇంటింటికి తిరిగి ఆ కుటుంబాలను ఓదార్చారు. ముందుగా బూర్జ మండలం తోటాడ గ్రామానికి చెందిన గేదెల సాంబ మూర్తి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే ఆముదాలవలస మండలంలోని దన్నాన పేటకు చెందిన గొర్రెల తిరుపతిరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదా ర్చారు. మండలంలోని పాత నిమ్మతొరులాడ కు చెందిన గొండు ఎర్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారన్న వార్త విన్న వెంటనే గుండెపోటుతో మృతి చెందిన ఈ కుటుంబాలను ఆమె పరామర్శించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గ ప్రవేశ ద్వారం వద్ద సాదర స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి కి మృతుల కుటుంబ సభ్యులను పేరు పేరునా రవికుమార్, రామ్మోహన్ నాయుడు పరిచయం చేశారు. సందర్భంగా ఆమె అందరకు అభిమానం చేస్తూ మీ ఆద రాభిమానాలకు ముగ్దురాలనయ్యానని, జీవితంలో ఇంతటి ఆనందం ఎన్నడూ కలుగలేదని భువనేశ్వరి అన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

416 పశువులకు గాలి కుంటువ్యాధి టీకాలు

పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో కురుడు పంచాయతీ బంజీరుపేట, యరకయ్యపేట, ఎలమంచిలి, చిన్న వెంకటాపురం, పెద్ద బమ్మిడి, జగన్నాధపురం గ్రామాలలో 416 పశువులకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టికాలను వేయటం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనసరిగా వేయించుకోవాలని సూచించారు. నాలుగుమాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు పశువులకు వేసుకోవచ్చునని, మూడు మాసాలు లోపల దూడలకి, అనారోగ్య పశువులకు, నిండు చూడుతో ఉన్న పశువులకు వేయకూడదని తెలిపారు. అలాగే చల్లని వాతావరణంలో అనగా ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్ళకూడదని పాడి రైతులకు వివరించారు. 103-106 డిగ్రీల జ్వరం, నోటి నుండి చొంగ కారడం, నోటిలో పుండ్లు ఏర్పడటం, కాలి గుంట్లు, కాళ్ళ దెక్కలులో పుండ్లు, ఆకలి మందగించటం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటివి గాలికుంటు వ్యాధి లక్షణములని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రజ్ఞచైతన్య, పశువైద్య సిబ్బంది కుటికుప్పల ముకుందరావు, బలరాం, బాలయ్య, శోభ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో భద్రాద్రి రాముడికి పంచ హారతి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీముఖలింగేశ్వరుని ఆలయం వద్ద భద్రాది రాముడుకి పంచ హారతి అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆలయ అర్చకులు పాల్గొని పూజాది కార్యక్రమాలు చేపట్టారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణంలో భాగంగా శ్రీరాముని విగ్రహాన్ని తిరువీధి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

DANDUPATI UMA (old name) D/o Dandupati Apparao resident of Jaggustulapeta, Amudalavalasa Mandal, Srikakulam Dist., change my name from Dandupati Uma(old name) to Linguberi Ramana Kumari(new name) hence forthI am being called as Linguberi Ramana Kumari for all purposes.

అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు

విశాలాంధ్ర-పలాస : అంగన్వాడి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ లు సాధన కోసం గత 24 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనదికాదని ఇది తగదని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవ రావు అన్నారు.గురువారం కాశీబుగ్గ ఐసిడిఎస్ కార్యాలయంవద్ద శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తుంటే సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 10 వేల మంది అంగన్వాడీలు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. వాలంటీరీల ద్వారా అంగన్వాడి కేంద్రాలు తాళాలు పగలగొడుతూ నడిపించాలని ప్రయత్నం చేస్తుందని, ఇది కచ్చితంగా నియంతృత్వ ధోరణి అని సమ్మె చేస్తున్న కార్మికులపట్ల సానుకూలంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి పాద యాత్ర చేసినప్పుడు అంగన్వాడీలకు ఏటా వెయ్యి రూపాయల పెంచుతానని, వారికి రాయితీలు ఇస్తానని పేర్కొన్నారని, అంగన్వాడీలకు పని భారం పెంచారే తప్ప వారి డిమాండ్ లు మాత్రం పరిష్కారం చేయలేదన్నారు. గ్రాడ్యుయేట్ అమలు చేయాలని రిటర్మెంట్ సమయంలో వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. బడా బడా కార్పొరేటర్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వానికి సాధారణంగా పేద ప్రజలకు అణగారిన వర్గాలకు బాలింతలకు పసిపిల్లలకు సేవలు ఇస్తున్న అంగన్వాడీలపట్ల ఈ నిర్లక్ష్యం తగదని మాధవరావు మండిపడ్డారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు అన్ని వర్గాల ప్రజానీకం అంగన్వాడీలకు అండగా నిలబడి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతునిస్తూ వారి వెనుక నిలబడాలని వారితో కలిసి ఉద్యమించ దానికి రావాలని మాధవరావు పిలుపునిచ్చారు. ఆయనతోపాటుగా వీకేఎస్ నాయకులు పురుషోత్తం, ధర్మారావు సిఐటియు నాయకులు గణపతి పాల్గొన్నారు.

బీజేపీ బీసీ సభ విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-అరసవల్లి : వైసీపీ బిసి వ్యతిరేక విధానాలు నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో పెద్దఎత్తున బిసి సామాజిక చైతన్య సభను జనవరి 7వ తేదీన (ఆదివారం) ఎ.ఎస్.రాజా కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నదని అలాగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా బిసి నాయకులు కుల నాయకులు పాల్గొంటున్నారని శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. బిజెపి ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు ముఖ్య అతిథులుగా ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ మరియు కేంద్ర మంత్రులు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అలాగే రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్రలో మరియు వైసీపీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు. బీసీలకు జీరో బడ్జెట్ నిధులతో పాలన చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కింది. 56 బిసి కుల కార్పొరేషన్లకు నిధులు లేవు, కార్పోరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు విధులివ్వకుండా అవమానించారన్నారు. అధికారాలు లేని బిసి కమిషన్ ఏర్పాటు చేశారు. బిసి కమిషన్ కి చట్టబద్ధత కలిపించలేదు. సబ్సిడీ రుణాలు, విదేశీ విద్యా రుణాలు, పారిశ్రామిక మూలధనం సబ్సిడీ రుణాలు నిలిపివేశారని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 37 శాతం ఉన్న రిజర్వేషన్ ని 22 శాతానికి తగ్గించారని, కులగణన పేరుతో మత మార్పిడి చేస్తున్నారని, బిసి ఉద్యోగులు అధికారులను ప్రాధాన్యత లేని పోస్టింగుల్లో నియమించారన్నారు. ఇపుడు జనగణన పేరుతో మత మార్పిడికి పాల్పడ్డారు. బిసిల పట్ల జగన్ రెడ్డి నైజాన్ని బిసి సభ ద్వారా ప్రజల ముందు నిలబెడతాం అని పేర్కొన్నారు. బిసి సమాజం నుండి వచ్చిన ప్రియాతమ భారత ప్రధాని నరేంద్రమోదీని ఆదర్శంగా తీసుకుని బిసిల ఆత్మగౌరవం కోసం బీసీలకు అండగా నిలిచిన భారతీయ జనతా పార్టీకి అండగా బిసి సమాజం నిలిచి ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేసుకోవాలని బిసి సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని పిలుపినిస్తున్నాం అని బిర్లంగి ఉమామహేశ్వరరావు తెలిపారు. కేంద్రంలో బిజెపి పాలనలో 27 మందికి ఒబిసిలకు కేంద్ర మంత్రులు, కేంద్ర విద్య సంస్థలలో 27 శాతం రిజర్వేషన్లు, సంచార సమాజం అభివృద్ధి బోర్డు, ఒబిసి కమిషన్ కి చట్టబద్ధత, ఒబిసిల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, వృత్తి నైపుణ్య శిక్షణ-చేయూత, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ఇంకా ఎన్నో సంక్షేమాలను బిసి సమాజానికి అందించి అండగా నిలిచింది మోదీజీ ప్రభుత్వం అని బిర్లంగి గుర్తు చేశారు.

మాట తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పని పాలకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త దువ్వాడ వాణి కొనియాడారు. గతంలో ఇచ్చిన వాగ్దానం మేరకు జనవరి నెల నుంచి అర్హులైన వారికి రూ.3వేలు ఫించన్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. పెరిగిన సామాజిక ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ గత టిడిపి పాలనలో పింఛన్‌లు కోసం ఎంత ఇబ్బంది పడేవారో మీకు తెలుసని క్యూలో నిలబడి వేచి ఉండి తెచ్చుకునేవారని ఈ ప్రభుత్వంలో ప్రతినెల ఉదయాన్నే ఇంటి వద్దకు వాలంటీర్లు వచ్చి పింఛన్ పంపిణి చేయడం జరుగుతుంది అని వివరించారు. అయితే ప్రస్తుత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతీ ఒక్కటి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులకు ఇచ్చే సామాజిక ఫించన్ మొత్తాన్ని రూ. 3వేలకు పెంచి, నూతన సంవత్సర కానుకగా వారికి అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలు, హామీల అమలు వైనంపై ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అని కొనియాడారు. త్వరలోనే జరిగే ఎన్నికల్లో మరోసారి జగన్ మోహనరెడ్డికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహనరెడ్డి ప్రభుత్వానికి ఓట్లు వేసి విజయ దంకా మోగిద్దాం అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మరిన్ని కొత్త పథకాలు అమలుచేస్తారన్నారు. అనంతరం వృద్దులకు పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు, వృద్దులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, సచివాలయ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, మండల విప్ బొద్దు అప్పన్న, సర్పంచ్‌లు కాళ్ళ సంజీవరావు, గురువెల్లి కేశవరావు, మెట్ట సింహాచలం, బోనేల ఎల్లయ్య, బలగ సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో కంటే అధనంగా వేతనాలు ఇస్తానని చెప్పిన హామీను అమలు చేయాలని అంగన్వాడీలు అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీలకు జిల్లా కలెక్టర్ పంపించిన షోకాజ్ నోటీలను కాల్చి నిరసన దీక్ష చేపట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పింఛన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ఎఫ్‌ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొండు నీలన్న, దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ఎప్పటికి పూర్తి అయ్యేను?

విశాలాంధ్ర-హిరమండలం : వంశధార రిజర్వాయర్ 19 టీఎంసిల సామర్ధ్యంతో నిర్మిస్తున్న సంఘతి తెలిసిందే అయితే రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక ఏడాది క్రితం జిల్లా పర్యటనలో భాగంగా గొట్ట బ్యారేజ్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే నదిలోని వర్షకాలం నీటిని రిజర్వాయర్‌లోనికి పంపే విధంగా చర్యలు తీసుకున్నారు. 2023 ఏప్రిల్ నెలలో సీఎం జగన్ ఈ పనులకు టెక్కలిలో ప్రారంభోత్సవం చేశారు. దీంతో 180 కోట్లు రూపాయలతో టెండర్‌లో గుత్తేదారుడు కైవసం చేసుకున్నారు. అయితే గురువారం నాటికి కొద్దో గొప్పో హిరమండలం 2 సచివాలయం వంశధార కుడి ప్రధాన కాలువ వద్ద మట్టి తీసి ట్యాంకు నిర్మించేందుకు గోతును త్రవ్వాదు. అయితే నత్తనడకన సాగుతున్న పనులు దృష్ట్యా ఎత్తిపోతల పథకం ద్వారా పనులు ఎప్పుడు జరిగేనో జలాశయంలోకి నీటిని పూర్తిస్థాయిలో ఎప్పుడు నింపేనో మూడు పంటలకు సాగునీరు ఎప్పుడు అందెనో అని రైతులు ఎదురుచూస్తున్నారు. వంశధార నిర్వశితుల త్యాగాలకు నేటికీ అదనపు పరిహారం కొంతమందికి అందలేదు. అధికారం లోకి వచ్చిన వెంటనే నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలుచేస్తామన్న సీఎం జగన్ మాటమార్చి అదనపు పరిహారం అని ఎకరా భూమికి 1లక్ష రూపాయలు ఇచ్చేసి దులుపు కున్నారు. కొంతమందికి ఆ అదనపు పరిహారం కూడా అందలేదు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 2013 భూ సేకరణ చట్టం ఎవరయితే ఇస్తారో వారికే మా మద్దత్తు అని వంశధార నిర్వశితులు అంటున్నారు. జిల్లా సస్యశ్యామలం వంశధార వలన అని అంటున్నారు జలాశయంలోకి నీరు నిండకుండా సాగునీటిని కాలువల ద్వారా విడిచి పెట్టగలరు వంశధార అధికారులు? లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇలా ఎన్నేళ్ల ఈ పనులు సాగేనో వంశదార రిజర్వాయర్ ద్వారా సాగు, త్రాగు నీరు 365 రోజులు ప్రజలు కు అందె దెప్పుడో ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయి ఎవరికి వారు జలాశయం పై దృష్టి పెడుతున్నారు కానీ నిర్వశితులు కే నష్టపరిహారం పూర్తిగా చాలని పరిహారం అందించారు,, ఒక్క ఎకరాకు 1 లక్ష రూపాయలు అదనపు పరిహారం క్రింద ఇప్పుడు ఒక లక్ష రూపాయలు అందించారు అంటే ఎకరాకు 2 లక్షలు అందింది జిల్లాలో ఎక్కడ ఎకరా 2 లక్షలకు దొరకదు కనీసం 25 నుంచి 99 లక్షలు రూపాయలు పలుకుతోంది. ఒక ఎకరాభూమి ప్రభుత్వాలు నిర్వాసితులు కు మేలు చేసేసాం అని డబ్బా వేసుకుంటున్నారు గాని నిర్వాసి తులు గొంతు నులిపేసారని నిర్వాసి తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండల సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండల కేంద్రంలో మండల ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఎంపీడీవో మోహన్ కుమార్ ప్రస్తుత సంవత్సరం యొక్క ఖర్చులు, చెల్లింపులు మరియు సం. 2024-2025 అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. వివిధ శాఖలకు సంబంధించి సమీక్షను నిర్వహించారు. గ్రామ, వార్డు స్థాయిల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలకు తగు పరిష్కారాలను ఆయా శాఖలకు తెలియజేశారు. ప్రధానంగా గ్రామాల నుంచి రైతుల ధాన్యం అమ్మకాల్లో రైతులకు తలెత్తుతున్న సమస్యల గురించి చర్చించారు. గ్రామ సర్పంచులు మరియు ప్రతినిధులు మిల్లర్ల వలన రైతుల ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా మండలంలో మిల్లర్లు రైతుల నుండి 5 నుండి 10 కేజీల వరకు ధాన్యాన్ని అదనంగా గుంజుకుంటు న్నారని, వ్యవసాయశాఖ అధికారి బీ. పద్మనాభానికి తెలియజేశారు. ఈ సమస్యపై ఎంపిపి వివరణ కోరగా, పైఅధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారంమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వంశధార నదిపైఉన్న గొట్టా బ్యారేజ్, హిరమండలం రిజర్వాయర్‌లో నీటి నిలువలు లేనందున రబీకు నీరు అందించలేమని వంశధార అధికారులు తెలియచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సహకారంతో అంగన్వాడీలలో ప్రతినెల వచ్చే రేషన్‌లానే ఈనెల కూడా రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఐసిడిఎస్ పిఓ గీత తెలియజేశారు. మండలంలో మొదటి విడత, రెండో విడత రీసర్వే జరిగిందని తహసిల్దార్ జి.లక్ష్మీనారాయణ తెలియజేశారు. కంప్లైంట్స్ ఉన్నచోట స్వయంగా వెళ్లి పరిశీలన చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కేవిజి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గోవిందు శివానందమూర్తి, జడ్పీటిసి సురవరపు నాగేశ్వర రావు, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

బేటి బచావో-బేటి పడావో

- బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : భారతదేశంలో 34శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఎల్‌సిపిఓ పి.లక్ష్మణరావు తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బేటి బచావో-బేటి పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ నుండి సాధారణ పౌరుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని బాల్య వివాహాల నిర్మూలనకు తోడ్పాటు అందించాలని ఎల్‌సిపిఓ లక్ష్మణరావు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కె వి జి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గోవిందు శివానందమూర్తి, జడ్పీటిసి సురవరపు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, ఎంపీడీవో మోహన్ కుమార్, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఐ సి పి ఎస్ సిబ్బంది మరియు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

భువనేశ్వరికి టీడీపీ కలమట టీమ్ స్వాగతం

విశాలాంధ్ర-కొత్తూరు : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కొత్తూరుకు పక్కనున్న బామిని మండలానికి పర్యటనకు వెళ్తున్న సందర్భంగా ముఖద్వారం కొత్తూరు కేంద్రంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ ఇన్చార్జి కలమట వెంకట రమణమూర్తి, పార్టీ కేడర్ స్వాగతం పలికారు బొకేను ఆమెకు అందజేశారు. వెంకట రమణ. సతీమణి మాజీ జడ్పీటిసి కలమట ఇందిరా, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కలమట సాగర్, ఆయన సతీమణి కలమట మాధురీలు కలమట అనుచరులు పలువురు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

మున్సిపాల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస : పలాస మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పారిశుద్ధ్య కార్మికులు కోరారు. గురువారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద 10వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాశీబుగ్గ గాంధీ విగ్రహం నుంచి పలాస మున్సిపాలిటీ కార్యాలయం వరకు పారిశుద్ధ్య కార్మికులు అర్ధనగ్నంగా ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిఐటీయు నాయకులు ఎన్.గణపతి, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.మురగన్, ఎం.రవి, దివాకర్, ఎస్.శంకర్, తిరుపతి, ప్రకాష్, ముఖి, సీతమ్మ, గులాబీ, సావిత్రి, లక్ష్మీలు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మందస : మండలం సొండిపూడిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులు బి.జ్యోతి, వై.సుజాత, ఎస్.పద్మ, బి.వందన, సంఘ సేవకురాలు కె.దైవకటాక్షంలను సన్మానించారు. కార్యక్రమంలో తులసీదాస్, ఎస్.దామోదర్, ఎన్.కరుణాకర్, జె.శాంతారావు, ఎన్.మురళీ, ఎన్.విజయ బాయి, ఎన్.ప్రవీణ్, జె.భాస్కరరావు, వై.రంజితలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో షర్మిల చేరిక హర్షించదగ్గ విషయం

విశాలాంధ్ర-రణస్థలం : వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల తమ పార్టీని విలీనం చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వైఎస్ షర్మిలను, కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారని ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొత్తకోట్ల సింహాద్రినాయుడు తెలిపారు. గురు వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలమ్మ చేరికపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈయనతోపాటు పిసిసి డెలిగేట్ కె. లక్ష్మీ, ఎం.గణేష్, కె.జోగినాయుడు, ఎ.జగదీష్‌నాయుడు, వై.సూర్య నారాయణ, తదితరుల పాల్గొన్నారు.

శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి కి చెందిన సర్పిపురం అవినాష్ అనే విద్యార్థి శ్రీకాకుళం లో పాలిటెక్నిక్ చదువుతున్నాడు.ఈ విద్యార్థికి శ్రీ చింతామణి ట్రస్ట్ దత్తత తీసుకొని విద్యార్థి పై చదువు నిమిత్తం గ్రామ పెద్దలు,శ్రీ చింతామణి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అధ్వర్యంలో 50 వేలు రూపాయలు విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి అవినాష్ ఉన్నత చదువుల కోసం పూర్తి బరోసా శ్రీ చింతామణి ట్రస్ట్ దే అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ సభ్యులు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, ఆరంగీ మదు పొల్లాయి లక్ష్మణమూర్తి, బి వెంకటేశ్వర రావు, రాజు, లోకనధం, బావన రవి కుమార్, బాలక శ్రీను, ఆనంద్, ఉమమహేశ్వరరావు, అప్పారావు, సింహాచలం, పందిరి దశ,శ్రీ చింతామణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-జలుమూరు : మండల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రి భాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బాలికల విద్యకు ఆమె చేసిన కృషిని పలువురు కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్క స్త్రీ సావిత్రిబాయి పూలే ను ఆదర్శవంతంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు ఆమదాలవలస రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ఆత్మీయ సత్కారం చేశారు.

ఆర్టీసీ సేవలు విస్తృతం చేసేందుకే లక్కీ డ్రా

ఆర్టీసీ డిపో మేనేజర్ సీతారాం నాయుడు

విశాలాంధ్ర-పలాస : ఆర్టీసీ సేవలను విస్తృతం చేసేందుకులక్కీ డ్రా నిర్వహిస్తున్నామని పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ రొణంకి సీతారాం నాయుడు అన్నారు. గురువారం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మూడు బస్సు రూట్‌లో లక్కీడ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదటి రూట్ లో పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, మాతల, రెండో రూట్ లో పొత్తంగి, మూడో రూట్ లో ఘూటి బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు తమ బస్సు టికెట్లపై ఫోన్ నెంబర్ వ్రాసి వేయడం జరిగిందని, ఇలా ప్రతీ 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా తీస్తున్నామన్నారు. డ్రాలో ప్రతీ రూట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. వీరికి లక్కీ షాపింగ్ మాల్ గెలుపొందిన ప్రతీ విజేతకు రూ. 1000 లు విలువ చేసే కూపన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వచ్చి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మాల్ మేనేజర్ శ్రీహరి, ఆర్టీసీ ట్రాఫిక్ సిఐ పినకాన సంతోష్ కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు డి.శ్రీనివాసరావు సిఎం.రావు, రాజు కామరాజు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే... పాతపట్నం రూట్‌లో మొదటి బహుమతి బి లోహిత్, ద్వితీయ బహుమతి వి చిట్టి, ఘూటి రూటులో మొదటి బహుమతి సుజాత, రెండో బహుమతి భాగ్యలక్ష్మి, పొత్తంగి రూట్ లో మొదటి బహుమతి బి కురేష్, రెండో బహుమతి చంద్రశేఖర్ దక్కించుకున్నారు.

దూసి ఉప సర్పంచ్ రాజీనామా

విశాలాంధ్ర-ఆమదాలవలస : దూసి పంచాయతీ ఉప సర్పంచ్ కంచరాన రమణమ్మ తన పదవికి రాజీనామా చేశారు. బుధవారం దూసి సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రం అందించారు. చూసి పంచాయతీ పరిధి నెల్లిమెట్ట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తమ గ్రామానికి సంబంధించి ఏ ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని, అలాగే ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లు కూడా తమ గ్రామంలోని అర్హులకు అందలేదని అంతేకాకుండా తమకు ఆరోగ్యం సరిగా లేదని ప్రభుత్వ కార్యక్రమాలకు పోతు న్నందున రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. తన ఆరోగ్య సమస్యల దృశ్య రాజీనామాను ఆమో దించాలని అందులో కోరారు. ఇది ఇలా ఉండగా ఇటీవల సర్పంచ్ వర్గానికి చెందిన కొంతమంది ప్రతి పనికి అడ్డు తగులు తు న్నారని, తమకు అనుకూలంగా పని చేస్తు న్నారని వాలంటీర్ను తొలగించి వైరి వర్గానికి అనుకూలమైన వారిని నియమించు కున్నం దున కలత చెంది రాజీనామా చేసినట్లు స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా పంచాయతీల అభివృద్ధిలో పాలకులు చూపుతున్న వివక్షతను తట్టుకోలేక రాజీ నామా చేసినట్లు సర్వత్ర వ్యక్తం అవుతుంది.

భక్తిశ్రద్ధలతో భవానీల ఇరుముడి పూజలు



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర, నౌపడ గ్రామాలలో వెంచేసి ఉన్న శివాలయము, శ్రీపాలపోలమ్మ తల్లి ఆలయాల సన్నిధిలో దుర్గభవానిల ఇరుముడి కార్యక్రమం గురువారం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా, పార్వతీ పరమేశ్వరులు, అమ్మవారు లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వ హించారు. అనంతరం నవచండీ హెూమాన్ని శివాలయము పూజారి శంకరరావు, శ్రీ లక్ష్మీ గణపతి పీఠాధిపతి విధాత నాగేశ్వరశర్మలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సుదూర ప్రాంతాలను నుండి వచ్చిన భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలాదారణ గురు భవాని మెట్ట వెంకటి, సన్నిధానం గురు భవాని రాజు భవాని, లింగరాజు, పిలక రాజా, జనపాన అప్పలరాజు, మహంతి రాజు, గ్రామస్తులు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

ఎస్సీలను ఆదుకున్నది జగన్మోహన్‌రెడ్డే...

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు బోనేల ఎల్లయ్య

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో ఎస్సీలకు అన్నివిధాలా అదుకున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డినేనని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ విభాగం కమిటి జిల్లా ఉపాధ్యక్షులు బోనేల ఎల్లయ్య అన్నారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక విలేకర్లుతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబట్టారని అందుకు అతను రుణపడి ఉంటానన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎస్సీలకు ఏ సంక్షేమ పథకమైన పార్టీలకు అతీతంగా నేరుగా అందుతున్నాయని, గతంలో టిడిపి నాయకులు ఇంటి చుట్టూ తిరిగిన వారికే అందేవని ఆయన వివరించారు. జిల్లాలో ఎస్సీ కులస్థులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించి సమస్యలను పరిష్కారిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. వైకాపా జిల్లా ఎస్సీసెల్‌విభాగం ఉపాధ్యాక్షుడుగా ఎల్లయ్య ఎంపిక పట్ల స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, బలగ సూర్యరావు తదితరులు అతనకు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు సామాగ్రి చోరీ

విశాలాంధ్ర-పలాస : మండలం పండా శాసనం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రాత్రి నాడు నేడు సామగ్రి దొంగిలించారు.పండా శాసనం ప్రభుత్వ పాఠశాలలో రూ. 8 లక్షలు వ్యయంతో నిర్మించిన అధునాతన మరుగుదొడ్లలో ఉన్న ఖరీదైన ట్యాప్‌లు, పైపులు, ఇతర గృహెూపకరణాలను దొంగిలించారు. ఉదయానికి ట్యాంక్‌లో నీరంతా ఆరుబయటకు రావడంతో గమనించిన గ్రామస్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసక రామారావుకు సమాచారం అందజేశారు. పాఠశాల సమయానికి ముందే వచ్చిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల కమిటీ చైర్మన్ రాజాం కూర్మారావుతో కలిసి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గురువారం నాడు మధ్యాహ్న భోజన వంటకు, చిన్నారులు మరుగుదొడ్లుకు మంచినీరు అందుబాటులోకి రాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. పండాశాశనం. హరిజనవీధి నుంచి మంచి నీటిని తీసుకువచ్చి సర్దుబాటు చేశారు. అనంతరం కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు.

ఇంటింటికి అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-పోలాకి: ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి అక్షింతలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రియాగ్రరంలో గురువారం యువ అర్చకులు విద్యావేత్త సుసరాపు శ్రీనాథ్ శర్మ మాట్లాడుతూ దేశ ప్రతిష్టకు ఇది శుభ సూచకమని అన్నారు. త్వరలో జరగనున్నా రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రపంచ దేశాలు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. రామ మందిరం నిర్మాణం పెద్దలతరం కళ అని అన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్మించిన రామ మందిరంపట్ల భక్తి భావాలతోభారత పౌరుల ఉన్నట్లు చెప్పారు. అటువంటి ప్రాముఖ్యత ఉండడంతో గ్రామంలో ఇంటింటికి అక్షింతలు అందజేసినట్లు చెప్పారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం ప్రాముఖ్యత ఆవశ్యకతను వివరించి భక్తిశ్రద్ధలతో అక్షింతలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూన అన్నయ్య భజన బృందం అధ్యక్షులు కోరాడ పెంటయ్య పురోహితులు కిరణ్ కుమార్ భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

సేవా మార్గమే ఉద్దానం యూత్ క్లబ్ లక్ష్యం : సర్పంచ్

విశాలాంధ్ర-కవిటి : బొరివంక కేంద్రంగా పనిచేస్తున్న ఉద్దానం యూత్ క్లబ్ సేవే లక్ష్యంగా తమ సేవలను కొనసాగిస్తుందని స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ అన్నారు.ఈ మేరకు గురువారం మండలం లోని బొరివంక గ్రామంలోని శివాలయం ఎదురుగా గల ఉద్దానం యూత్ క్లబ్ నూతన భవనాన్ని సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఉద్దానం యూత్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తద్వారా గ్రామానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని అటువంటి క్లబ్ కు నేడు స్వంత భవనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాంప్రసాద్ జన్మదినం కూడా కావడంతో క్లబ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయనను ఘనంగా సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దుద్ధి సతీష్ కుమార్,మాజీ సర్పంచ్ లక్ష్మి కామేశ్వరరావు,గెస్ట్ అధ్యక్షులు శంకరరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు రంగనాథం,వార్డ్ మెంబర్లు,ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.